# సురాజ్యఉద్యమం ఆగస్టు 9 –డిశంబర్ 9 వరకు

**ఆగస్టు 9 క్విట్ ఇండియా దినం - డిశంబర్ 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం**

# సురాజ్యఉద్యమం – ప్రారంభ కార్యక్రమాలు

## (ఆగస్టు 9 నుండి అక్టోబర్ 2 వరకు)

**I అన్ని జిల్లా కేంద్రాలలో ఆగస్టు 9 - సురాజ్య ఉద్యమం ప్రారంభం**

('క్విట్ఇండియా డే – క్విట్ కరప్షన్ డే' గా నిర్వహించడం)

( ఆగస్టు 9 కార్యక్రమాన్ని జిల్లా కేంద్రానికి పరిమితం చేసుకుని ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించాలి)

| | | |
|---|---|---|
| **ఉదయం 9 గం॥** | – | గాంధీజీ విగ్రహానికి పూలమాల |
| | – | సురాజ్యఉద్యమ ప్రతిజ్ఞ |
| 9–30 | – | సమావేశం జరిగే హాలు దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ |
| 10–00 | – | సురాజ్య ఉద్యమ ప్రారంభం సమావేశం |
| | – | దేశమును ప్రేమించుమన్నా గీతాలాపన |
| | – | సురాజ్య ఉద్యమ లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ |
| | | విశృంఖలమైన అవినీతి |
| | | అవినీతికి మూలం – రాజకీయ వ్యవస్థ |
| | | అవినీతి నిరోధక యంత్రాంగం |
| | | పాలనలో వికేంద్రీకరణ – స్థానిక ప్రభుత్వాలు |
| 10–30 | – | **సురాజ్యఉద్యమ లక్ష్యాలపై చర్చ** |
| | | ఆహ్వానించిన పుర ప్రముఖులు |
| | – | విద్యాసంస్థల ప్రతినిధులు |
| | | స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు |
| | | విద్యార్థి, మహిళా ప్రతినిధులతో చర్చా కార్యక్రమం |
| | | హాజరైన సభికుల ప్రశ్నలు – వివరణలు |
| 12–00 | – | **అవినీతిపై స్వానుభవాల ప్రకటనలు** |
| 12–30 | – | పట్టణంలో భవిష్యత్ కార్యక్రమాలు |

1. వివిధ రాజకీయ పార్టీలు – అనుబంధ ప్రజాసంఘాలతో రౌండ్‌టేబుల్
2. ప్రతి విద్యాసంస్థలో సురాజ్యంపై చర్చా కార్యక్రమాలు
3. ప్రతి స్వచ్ఛంద సంస్థ తన సభ్యులు, ఆహ్వానితులతో సురాజ్యంపై ప్రత్యేక చర్చా కార్యక్రమాలు
4. మేధావులు – పురప్రముఖులతో చర్చావేదిక

5. పట్టణంలో వివిధ రంగాలలో అవినీతిపై ప్రజా ఛార్జిషీట్‌ల ప్రకటనలు

- అవినీతిపై స్వానుభవాలను వెల్లడించే కార్యక్రమాలు

ఉదయం : 12-45 - పట్టణానికి తాత్కాలిక సన్నాహక సంఘం ఏర్పాటు

## అన్ని మున్సిపల్ పట్టణాలలో ఆగస్టు 10 నుండి సెప్టెంబర్ 30 వరకు

**II ఆగస్టు 10-20 వరకు** పట్టణాలలో సురాజ్య ఉద్యమ సదస్సులు

(జిల్లాకేంద్రంలో నిర్వహించిన పద్ధతిలోనే అన్ని మున్సిపల్ పట్టణాలలో తొలిదశ కార్యక్రమం యధాతధంగా నిర్వహించాలి.

- సన్నాహక కమిటీల ఏర్పాటు

**III అన్ని మున్సిపల్ పట్టణాలలో ఆగస్టు 15 - సెప్టెంబరు 15 వరకు**

- వివిధ రాజకీయ పార్టీలు - అనుబంధ ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్
- ప్రతి విద్యాసంస్థలో సురాజ్య ఉద్యమంపై ఒక చర్చా కార్యక్రమం

  ప్రతి స్వచ్ఛంద సంస్థ నిర్వహించే చర్చా కార్యక్రమం
- పట్టణంలో వివిధ తరగతుల మేధావులు - పుర ప్రముఖులతో రౌండ్‌టేబుల్
- వివిధ ఆఫీసులలో - పథకాలలో అవినీతిపై వివరాల సేకరణ ఛార్జిషీట్‌ల ప్రకటన
- అవినీతిపై స్వానుభవాల వెల్లడి

  (పై రెండు కార్యక్రమాల నిర్వహణకి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి)
- సురాజ్య ఉద్యమ వలంటీర్ల నమోదు

**IV సెప్టెంబరు 15 - 20 తేదీల మధ్య - సురాజ్యఉద్యమ కమిటీలు**

అన్ని పట్టణాలలో ఆసక్తి గల పుర ప్రముఖులు, విద్యాసంస్థల ప్రతినిధులు - స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు యువత, మహిళలతో విస్తృతమైన సురాజ్య ఉద్యమ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.

రోజువారీ కారక్రమాల నిర్వహణ ఒక చిన్న సారధ్య సంఘాన్ని 9-11 మందితో ఏర్పాటు చేసుకోవాలి.

**V సెప్టెంబరు 15-30 - వలంటీర్ల శిక్షణ**

సురాజ్య ఉద్యమ వలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించుకోవాలి

**VI అక్టోబరు 2 - గాంధీ విగ్రహం దగ్గర సామూహిక సత్యాగ్రహం**

- కోటిమంది ప్రజలను చైతన్యపరిచే భవిష్యత్ కార్యక్రమాల ప్రకటన
- ప్రజా డిమాండ్ల పత్రం విడుదల